


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 19, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# తెలంగాణ ప్రాజెక్టులకు అడ్డంకులు వేయకండి

- సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను రద్దు చేయాలని డిమాండ్
- కొల్లపూర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన
- నీటి పారుదల ప్రాజెక్టులు - మహిళా సంక్షేమం
- పాలమూరు ప్రాజెక్టులు డిసెంబర్ 9 నాటికి భూసేకరణ పూర్తి
- ఉద్యోగ నియామకాలు - తెలంగాణ మోడల్
- కొల్లపూర్ అభివృద్ధికి పలు ప్రతిపాదనలు



**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణలో అత్యంత కీలకమైన పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు డిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు విజ్ఞప్తి చేశారు. “తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. సహకరించాలని కోరుతున్నాం. మా విజ్ఞప్తులను వినకపోతే పోరాటం చేసి సాధించుకుంటాం. నాయకత్వం వహించే బాధ్యత నేను తీసుకుంటా..” అని స్పష్టం చేశారు.

## ఇండియా కూటమికి టాటా
# ఆమ్ ఆద్మీ పార్టీ




**అక్షర విజేత,ఢిల్లీ:**

ఇండియా కూటమి నుంచి బయటకు వస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రకటించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21,2025 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జూలై 19న ఇండియా కూటమి నేతలు సమావేశం కావాలని భావిస్తున్నాయి. ఆప్ తాజా నిర్ణయంతో ఇండియా కూటమి నిర్వహించబోతున్న సమావేశానికి హాజరుకా బోవడం లేదని ఆప్ చెప్పింది. ఇకపై ఇండియా కూటమిలో తాము భాగం కాదని ఆప్ వెల్లడించింది. ఢిల్లీలో జరిగిన అసెంబ్లీలో ఒంటరిగానే పోటీ చేసి ఓడిపోయింది. ఆ తర్వాత ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల్లో బైపోల్ ఎన్నికల్లో ఆప్ ఎలాంటి పొత్తులు లేకుండా విజయం సాధించింది.

## సీఎం సిద్ధరామయ్యకు మెటా క్షమాపణలు



**అక్షర విజేత,ఢిల్లీ:**

కన్నడ అనువాదంలో జరిగిన పొరపాటుపై కర్నాటక సీఎం సిద్దరామయ్యకు మెటా సంస్థ క్షమాపణ చెప్పింది. ఇలా జరిగినందుకు క్షమాపణలు కోరుతున్నట్లు పేర్కొంది.

## మా బావను పదేళ్లుగా వేధిస్తున్నారు

- కేసును రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ



**అక్షర విజేత,ఢిల్లీ:**

రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావను (రాబర్ట్ వాద్రాను) వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- అన్ని పథకాలు మహిళల పేరునే..
- ఏ పథకమైన మహాలక్ష్మల చేతుల్లోనే.
- సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు.
- ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి పాల్గొన్న మంత్రి తుమ్మల.




## అమెరికాతో ఒప్పందాలపై జాగ్రత్త

### ఆర్బీఐ మాజీ గవర్నర్ హెచ్చరిక



**జన్యూఢిల్లీ :**

అమెరికాతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపేటపుడు ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవహారాల్లో భారత్ చాలా తెలివిగా, జాగ్రత్తగా ఆలోచించి, వ్యవహరించాల్సి వుందని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ శుక్రవారం హెచ్చరించారు. భారతదేశ ఆర్థిక వృద్ధి



## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ మీడియా సమావేశం

**అక్షర విజేత ఖమ్మం:-**

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్,

## ఇండియా కూటమికి టాటా ఆమ్ ఆద్మీ పార్టీ

పంజాబ్ లో తన స్థానాన్ని నిలబెట్టుకొని, గుజరాత్ ఓ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకొని బీజేపీకి సవాల్ విసిరింది. మరోవైపు రానున్న రోజుల్లో పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో ఇండియా కూటమి నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ బయటకు రావడంపై రాజకీయ చర్చనీయాంశంగా మారింది.గతేడాది అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని ఓడించేందుకు ఆప్, ఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా అన్ని యూపీఏ పార్టీ ఇండియా కూటమి పేరుతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. తాము గతేడాది లోక్‌సభ ఎన్నికల విషయంలో పనిచేసిన మాట వాస్తమే కానీ, ఇప్పుడు కూటమిలో లేము అని ఆప్ కుండ బద్ధలు కొట్టింది.

## సీఎం సిద్ధరామయ్యకుమెటా క్షమాపణలు

కన్నడ అనువాదం సరిగా లేదనే సమస్యను పరిష్కరించామని మెటా ప్రతినిధి తెలిపారు. అనువాదంలో ఏఐ టూల్ మిషన్ తప్పిదం వల్ల ఇలా జరిగిందని కంపెనీ ఫేస్‌బుక్‌లో పేర్కొం ది. కచ్చితమైన అనువాదాన్ని అందించేందుకు కృషి చేస్తామని వెల్లడిం చింది. సాంకేతికతను మెరుగుపరచడానికి నిరంతరం అభిప్రాయాలు తెలుసుకుంటున్నామని చెప్పింది. ఇటీవల ప్రముఖ నటి సరోజా దేవి కన్నుమూశారు. ఆమె మృతికి సంతాపం తెల్పుతూ సిద్ధరామయ్య కన్నడలో ఒక పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌ను ఇంగ్లీషులోకి మెటా సంస్థ తప్పుగా అనువదిం చింది. సిద్ధరామయ్య కన్నుమూత అంటూ అనువదించింది. ఈ పరిణామం రాష్ట్ర ప్రభుత్వా నికి తీవ్ర ఆగ్రహాన్ని తెప్పింది. దీంతో మెటాకు సిద్ధరామయ్య ఘాటు లేఖ రాశారు. కన్నడ ఆటో ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. తాజాగా స్పందించిన మెటా జరిగిన పొరపాటుపై క్షమాపణలు కోరింది.

## మా బావను పదేళ్లుగా వేధిస్తున్నారు

ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు.వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యం లో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ మీడియా సమావేశం

ఆర్.జె.సి కృష్ణ, ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, ఖమర్ తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేతకాని ముఖ్యమంత్రిగా పరిపాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి మూరపు నిర్ణయాలపై తీవ్రంగా మండిపడ్డారు. ఖమ్మం జిల్లా ప్రగతిలో ముగ్గురు మంత్రుల వైఫల్యాలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.మాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత అడ్డగోలుగా మాట్లాడినా.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టేది లేదు : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. 42శాతం రిజర్వేషన్లు, సబ్ ప్లాన్ పేరుతో బీసీలను దారుణంగా మోసం చేశారు.ఎరువులు, విత్తనాల కొరతతో రైతులు ఆగం అవుతుంటే.. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంది.ఇప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు వంద సీట్లు ఖాయం.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఖతం.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఖతం.రేవంత్ లాంటి దుర్మార్గులు ఉంటారని భారతరత్న అంబేద్కర్ కూడా ఊహించలేకపోయారు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి కామెంట్స్:**

ఓటు వేసిన పాపానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తమను కాటికి పంపుతుందన్న నిజం తెలంగాణ ప్రజలకు అర్థమైంది.ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 100 సీట్లతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు.తెలంగాణలోని ప్రతీ రంగాన్ని, ప్రతీ ఒక్కరిని కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది.అందుకే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడానికి రెడీగా ఉన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దాకా తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత అడ్డగోలుగా మాట్లాడినా, ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ అమలు చేసినా వదిలిపెట్టేది లేదు. ప్రజలను పీక్కు తింటున్న రేవంత్ రెడ్డి భరతం పడతాం.కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి పటిష్ట పునాదులు ఏర్పాటు చేయాలని లక్ష్యంతో కేసీఆర్ గారు పది సంవత్సరాలు పనిచేశారు.వ్యవసాయం, సాగునీరు, పట్టణ అభివృద్ధి, పల్లె ప్రగతి, విద్యా, వైద్యం, గిరిజన, దళిత సంక్షేమం, మైనార్టీ, మహిళలతోపాటు బలహీన రంగాలకు సంక్షేమం కోసం పనిచేసి ప్రతి రంగంలో భారతదేశానికి తెలంగాణను ఆదర్శంగా నిలిపాము. ఇవాళ తెలంగాణ పాటిస్తే రేపు దేశం అనుసరిస్తుంది అన్నట్టు పని చేశాము. 2014లో కేవలం 63 సీట్లు సాధించిన బీఆర్ఎస్ పార్టీ 2018 నాటికి 88 సీట్లను గెలుచుకుంది. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి 2023లో మాత్రం ప్రజలు వారికి అధికారాన్ని కట్టబెట్టారు. బోగస్ మాటలతో రైతులను, ఆగం పట్టించింద్రు. రాహుల్, ప్రియాంక గాంధీలను పిలిపించి యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులను బురిడీ కొట్టించారు.ఫ్రీ బస్సు, నెలకు రూ. 2500, తులం బంగారం పేరుతో ఆడబిడ్డలను దగా చేశారు.ప్రతి ఇంట్లో ఇద్దరికీ నెలకు రూ. 4,000 పెన్షన్ ఇస్తామని వృద్ధులను కూడా ఘోరంగా మోసం చేశారు. 42% రిజర్వేషన్ల పేరుతో, బీసీ సబ్ ప్లాన్, లక్ష కోట్ల బడ్జెట్ అని చెప్పి బీసీలను మోసం చేశారు.ఖమ్మంలో ఉన్న ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా 2023లో పార్టీకి నష్టం జరిగింది. ఓటు వేసిన పాపానికి కాంగ్రెస్ కాటేసి కాటికి పంపుతుందన్న నిజం తెలంగాణ ప్రజలకు అర్థమైంది. ఈరోజు ఎన్ని కలు జరిగితే 100 సీట్లతో కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అవుతారన్న నిజం కాంగ్రెస్, బీజేపీల కు తెలుసు. ఇంత నీచమైన రాజకీయాలు ఉంటాయని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా ఊహించలేదు. అందుకే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసే రీకాల్ వ్యవస్థను రాజ్యాంగంలో పెట్టలేదు. అందుకే తెలంగాణ ప్రజలు మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓపిగ్గా భరించాల్సి వస్తుంది. ఒక్క తప్పు ఓటు వేసిందుకు ఐదేళ్లు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలంగాణ ప్రజలకు అర్థమైంది. ప్రతినాయకుడు ఉంటేనే నాయకుడి విలువ తెలుస్తుంది. గుర్రం విలువ తెలవాలంటే గాడిదను చూడాలి.కాంగ్రెస్ అనే గాడిద తెలంగాణలో సృష్టిస్తున్న అరాచకాలను చూసి రైతులుగుండెలుబాదుకుంటున్నారు.

## అమెరికాతో ఒప్పందాలపై జాగ్రత్త

రేటు 6-7శాతం మధ్య స్థిరపడిందని, అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు నెలకొన్న కారణంగా చాలా స్వల్పమైన శాతంలో ప్రభావితమై వుండొచ్చునని రాజన్ పేర్కొన్నారు. పీటీఐ వీడియోస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలు వెల్లడించారు. సాధారణంగా వ్యవసాయ రంగానికి సంపన్న దేశాలు భారీగా సబ్సిడీలు ఇస్తూ వుంటాయి. దాదాపు ప్రతి దేశం తన రైతాంగానికి ఎంతో కొంత సబ్సిడీ ఇస్తూ వుంటుంది. వారితో పోలిస్తే మన రైతులు చాలా స్వల్ప మొత్తాల్లోనే రాయితీలను పొందవచ్చు, లేదా వారికన్నా తక్కువ కూడా వుండొచ్చు, ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి అడ్డూ అదుపు లేకుండా బయట నుంచి వ్యవసాయ ఉత్పత్తుల వెల్లువ దేశంలోకి వచ్చిపడితే మన రైతాంగానికి అనేక సమస్యలు తలెత్తవచ్చని అన్నారు. దేశంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించవచ్చని ఆయన సూచించారు. ముఖ్యంగా డెయిరీ ఉత్పత్తుల రంగంలో ఇందుకు పరిస్థితులు సానుకూలంగా వున్నాయన్నారు. కేవలం ముడి పదార్థాలు ఎగుమతి చేయడానికి బదులుగా విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పిస్తే స్థానిక రైతాంగం ప్రయోజనాలు పొందుతారని, తమ ఉత్పత్తులకు మరింత విలువను జోడించి మరింత డబ్బును ఆర్జిస్తారని అన్నారు. "విదేశీ పాల దిగుమతులను స్వాగతించే బదులు ఇతర మార్గాలను అన్వేషించాలి. ఇవన్నీ చాలా జాగ్రత్తగా, తెలివిగా చర్చించాలి. వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నంత కాలం ఎగుమతులు, పెట్టుబడుల రెండింటికీ ప్రతికూలంగా ఉంటుంది. అమెరికా చైనాపై, ఆసియాలోని కొన్ని ఇతర దేశాలపై విధించే సుంకాలు భారతదేశంపై విధించే సుంకాల కంటే ఎక్కువగా ఉంటే.. తయారీ రంగం భారత్‌కు మళ్లవచ్చు." అని రాజన్ తెలిపారు.ప్రస్తుత వాణిజ్య చర్చల్లో భారత్ తన ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవ డానికి తెలివిగా వ్యవహరించాలని ఆయన పునరుద్ఘాటించారు. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ప్రస్తుతం వాషింగ్టన్‌లో భారత బృందం ఐదవ రౌండ్ చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజన్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి. ఈ వారం ప్రారంభంలోనే భారత బృందం ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం(బీటీఏ) పై ఐదవ దఫా చర్చలు కోసం వాషింగ్టన్ వెళ్లిన సంగతి తెలిసిందే.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత





**అక్షర విజేత ఖమ్మం:-**

రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,

రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని, రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే, స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు.

రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు, గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు.

కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, లోన్లు, ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి, ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి, వాకింగ్ చేస్తే, అన్ని బాధలు మర్చిపోయి, ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు. ఫెన్సింగ్ చేసి, జంతువుల తెచ్చి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మ%శీ%డమైన పార్క్ గా, హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు.ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి, టూరిజం, మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి, వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి, అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు.జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రమాద భీమా, లోన్ భీమా, జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు, 60 వేల కొత్త సభ్యుల చేర్పు, ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు, మరణించిన 15 మంది సభ్యులకు రూ. 11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి, సంబంధిత సంఘాలకు చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు అడ్డంకులు వేయకండి

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను రద్దు చేయాలని డిమాండ్**

ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు పాలమూరును దత్తత తీసుకున్న చంద్రబాబుకి ఇప్పుడు. రెండు రాష్టాలు సమంగా, తెలుగు వారు అభివృద్ధి సాధించాలన్న ఆలోచనే నిజమైతే రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

**కొల్లపూర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన**

నాగర్‌కర్నూలు జిల్లా కొల్లపూర్, జటప్రోలులో ప్రతిపాదిత యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ముందుగా అక్కడ మదనగోపాల స్వామి వారి ఆలయం చేరుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన అనంతరం, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో జరిగిన "ప్రజా పాలన %-% ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**నీటి పారుదల ప్రాజెక్టులు - మహిళా సంక్షేమం**

రాష్ట్రంలోని ప్రతిపాదిత నీటి పారుదల ప్రాజెక్టులు, మహిళాభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల వంటి అంశాలను రేవంత్ రెడ్డి ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి విజ్ఞప్తి చేస్తూనే అడ్డుపడితే పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

**పాలమూరు ప్రాజెక్టులు డిసెంబర్ 9 నాటికి భూసేకరణ పూర్తి**

"మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. అక్కడి సూర్యుడి ఇక్కడ పొడిచినా ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. పాలమూరు వలసల జిల్లా కాదు. పరిపాలన అందించే జిల్లాగా నిరూపిస్తాం. చంద్రబాబు నాయుడు గారికి మా విజ్ఞప్తి. వారు బాధ్యతగా వ్యవహరించాలి. సహకరించి ఉదారతను చాటుకోవాలి.

పాలమూరు - రంగారెడ్డి, డిండి, కల్వకుర్తి, భీమా, కోయిల్ సాగర్, నెట్టెంపాడు అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను ఈ ఏడాది డిసెంబర్ 9 నాటికి పూర్తి చేసి అందరికీ నష్ట పరిహారం చెల్లిస్తాం. రాబోయే రెండేండ్లలో ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పని చేస్తాం. అలాగే, తుమ్మిడిహెట్టి నుంచి వికారాబాద్, తాండూరు, చేవెళ్ల వరకు నీరు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటాం."

**ఉద్యోగ నియామకాలు - తెలంగాణ మోడల్**

"అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే ఎస్సీ ఉప కులాల వర్గీకరణ పూర్తి చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. ఎస్సీ ఉపకులాలకు నష్టం వాటిల్లకూడదని వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యాక భర్తీ



చేయాలన్న ఉద్దేశంతో కొంతకాలం ఆపి ఇప్పుడు పూర్తి చేయబోతున్నాం.

ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాల కాలం పూర్తయ్యే లోపు మరో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. మొత్తంగా లక్ష ఉద్యోగాలను భర్తీ చేసి దేశానికే ఆదర్శంగా, తెలంగాణ మాడల్ ను ఆవిష్కరిస్తాం. విదేశీ పర్యటనల సందర్భంగా దాదాపు 3 లక్షల కోట్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగావకాశాలు కల్పించాం."

**మహిళల అభ్యున్నతికి ప్రత్యేక పథకాలు**

"అధికారం చేపట్టిన 18 నెలల కాలంలో దేశంలో ఏ రాష్ట్రం చేయలేనన్ని సంక్షేమ పథకాలు మహిళలకు అందించాం. మహిళలను చైతన్యవంతులను చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని లక్ష్యంగా నిర్దేశించాం. తెలంగాణ 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించాం.."

**కొల్లపూర్ అభివృద్ధికి పలు ప్రతిపాదనలు**

వెనుకబడిన ప్రాంతమైన కొల్లాపూర్ అభివృద్ధికి సంబంధించి మంత్రి జూపల్లి విజ్ఞప్తులపై సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహకి సూచించారు.

**మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు % చెక్కుల పంపిణీ**

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద 344 కోట్ల రూపాయల చెక్కును అందించారు. అలాగే బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ప్రమాద బీమా, లోన్ బీమాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. పలువురు లబ్ధిదారులకు ఆహార భద్రత (రేషన్ కార్డులు) కార్డులను అందించారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు

**స్నేహ సొసైటీ సిద్దయ్య, స్నేహ సొసైటీ అందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి**








అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాలు పండగలనేనని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, స్నేహ సొసైటీ అంధుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అన్నారు. శుక్రవారం నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఆవరణలో సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బోనాల పండుగను విద్యార్థిని విద్యార్థులు మహిళలతో కలిసి అంగరంగ వైభవంగా డప్పు మేళవాయిద్యాలతో నిర్వహించారు. మొదట స్నేహ సొసైటీ ఆవరణలో డప్పులతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆడపడుచులకు తాంబూలం అందజేసి ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా జరిగింది. డప్పు చప్పుళ్లు, నృత్యాల నడుమ మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ స్నేహ సొసైటీ నుండి హౌసింగ్ బోర్డు కాలోనీ పోచమ్మ మందిరానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలు, నైవేద్యాలు సమర్పించారు. నిజామాబాద్ జిల్లా ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సహాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని అమ్మవారి దయ వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, అవరోధాలు లేకుండా ఎలాంటి మహమ్మారిలు రాకుండా చూడాలని కోరారు. సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించుకోవడం జరిగిందని అన్నారు. దేశ రైతులు, సైనికుల తో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందులో మనం ఉండాలని కోరుకున్నారు. బోనాలు కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లు వంశీ ప్రియ, సుచి, ప్రశాంతిలు బోనాలు ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి కోఆర్డినేటర్ కిరణ్మయి స్నేహ టీవీ ప్రోగ్రాం మేనేజర్ బాలరాజు ట్రాన్స్ జెండర్ల నాయకులు జరీనా, గంగా, శ్యామల, ఆరతి, పాల్గొన్నారు. వీరితోపాటు స్నేహ టి ఐ జిఎన్ఎమ్ కౌన్సిలర్ అవుట్ రీచ్ వర్కర్లు, ఫీల్ ఎద్యుకేటర్లు, మహిళ సెక్స్ వర్కర్లు పాల్గొన్నారు.

## గాలివానలకు వంగిన స్తంభాలను సరిచేస్తాం

విద్యుత్ శాఖ ఏఈ యాసిన్

అక్షర విజేత, పెద్ద శంకరంపేట:



పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని ఊతులూరు శివారులోని కరెంటు స్తంభం ఇటీవల గాలి వాన దుమారానికి వంగింది. కర్ర ప్రాణాలను కాపాడుతుందా వే టు న్యూస్ శీర్షకు పెద్ద శంకరంపేట్ విద్యుత్ ఏఈ స్పందిస్తూ ఈ లైన్ కు కరెంటు మూడు సంవత్సరాల క్రితమే సప్లై నిలిపివేసినట్లు తెలిపారు వంగిన స్తంభం చేన్లో పత్తి ఉన్నందున పత్తి క్రాప్ పూర్తి అయినంక వంగిన స్తంభం సరి చేస్తామని తెలిపారు.

## నాగారం జేఏసికి మద్దతుగా ముందుకొస్తున్న పలువురు నాయకులు



అక్షర విజేత,కీసర నాగారం:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ లో జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై మేము కూడా భాగస్వామ్యుల మావుతామణి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జేఏసీ లో చేరిన మల్ రెడ్డి సతీష్ రెడ్డి ఎస్ వి నగర్, సాయి,సంజీవ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఎన్ విజయ బీబీసీ కాలనీ మాజీ ప్రెసిడెంట్ సతీష్ చక్రదరా ఎంక్లవ్ విజయ కుమార్ మరియు అవినాష్ పాండే సాయి సంజీవ నగర్ కాలనీ వీరందరిని స్వాధరంగా ఆహ్వానించిన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ప్రసిడెంట్ జయకుమార్ , వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ గంద్ర కమలాకర్ పటేల్ మరియు సెక్రటరీ నందాకిషోర్.జాయింట్ యాక్షన్ కమిటీ నాగారం మున్సిపాలిటీలోని అనేక సేవ కార్యక్రమాలు చేసుకుంటూ అనేక విధాలుగా సమస్యలపై పోరాటం చేస్తుంది.

## ప్రాథమిక పాఠశాల ప్రార్థన సమయానికి చేరుకున్న డీఈవో.!

జిల్లా విద్యాధికారి రాధా కిషన్.!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతుల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. తరగతి గదుల సుందరీకరణను అభినందించి, విద్యార్థుల స్పందనల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, స్వప్న కుమారి, రాజేంద్ర ప్రసాద్లకు పలు సూచనలు చేసారు. ఆయన వెంట ఎంఈఓ బుచ్చా నాయక్ , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలచంద్రం , క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రవీందర్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నానో యూరియా డిఎపి పైన డీలర్లకు అవగాహన




అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ లోని రైతు వేదికలో ఫర్టిలైజర్స్ డీలర్ల కు ఇఫ్కో కాంపెనీ లోని నానో యూరియా డిఎపి పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఏవో స్వరూప రాణి పాల్గొని వారు మాట్లాడుతూ ఇఫ్కో నానో యూరియా కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అని నానో యూరియా వాడటం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకత మరియు నాణ్యతను మెరుగుపరుస్తుందని నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని గాలి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది.నానో ఎరువులను బయోస్టిమ్యులెంట్స్ పురుగు మందులు చాలా వ్యవసాయ రసాయనాలతో కలపవచ్చు.రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తుంది.తెగులు మరియు వ్యాధి సంభావనీయత తగ్గిస్తుంది.విష రహితం మరియు పర్యావరణహితం. నిల్వ చేయడం రవాణా చేయడం సులభం అని అన్నారు.నానో యూరియా వాడటం వల్ల కలిగే లాభాలు విత్తనాల అంకురోత్పత్తిని మెరుగు పరుస్తుంది మరియు నారు మార్పిడి షాక్ను తగ్గిస్తుంది.పంటకు పర్యావరణ ఒత్తిడి తెగుళ్లు వ్యాదుల నుండి తట్టుకునే నిరోధక శక్తిని ఇస్తుంది.మొక్కల సేంద్రీయ రసాయన ఎరువుల పోషక వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.పంట ఉత్పత్తి నాణ్యత మెరుగుపరచడంతో పాటు రైతుకు లాభం చేకూరుతుంది. నానో యూరియా డిఎపి పంటలపై పిచికారీ మాత్రమే చేయాలి. డ్రిపులో గాని ఇసుకలో కానీ కలిపి గాని పంటలకు వేయరాదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బాబు నాయక్, ఏవో నాగరాజు, ఇఫ్కో సంస్థ రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్, జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు,డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.

డబల్ బెడ్ రూంలను పరిశీలించిన విద్యుత్ సివిల్ ఇంజనీర్ అధికారులు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

లింగంపల్లి గేటు వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లకు నెల రోజులలోగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని విద్యుత్ సివిల్ ఇంజనీర్ అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి గేటు వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను శుక్రవారం అధికారులు పరిశీలించడం జరిగింది. విద్యుత్ సివిల్ ఇంజనీర్ అధికారులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు నెల రోజులలోగా విద్యుత్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ముందస్తు అరెస్టుతో బిజెపి నాయకులను ఆపలేరు

అక్షర విజేత వీపనగండ్ల:



కొల్లాపూర్ నియోజక వర్గం జట్టుపోల్ గ్రామంలో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.కాబట్టి బీజేవైఎం నాయకులు సభను అడ్డుకునే అవకాశం ఉన్నందున ముందస్తుగా బీజేవైఎం నాయకులు మహేష్ ను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కేటీఆర్

అక్షర విజేత ఖమ్మం:



నగరంలోని కవిరాజు నగర్ లో ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ళ్ళ అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు.పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య,తాటి వెంకటేశ్వర్లు.

## బిజెపి మాజీ అధ్యక్షులు రాజుని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..!

అక్షర విజేత, ఆత్మకూర్/హన్మకొండ

పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు తండ్రి బలవంతుల సదయ్య ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. శుక్రవారం రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి , డా. సిరంగి సంతోష్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి,మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,దామెర మండలం అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్,ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ , బీజేవైఎం నాయకులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య ,మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య ,రవ్వ శివప్రసాద్ మండల కార్యదర్శి వజ్ర రవి కుమార్, పోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి వినతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి యాదవ సంఘ సభ్యులు యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కోరారు. రూరల్ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, యాదవ సంఘనికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, ఇందల్వాయి యాదవ సంగం అధ్యక్షులు గొల్ల లింగం, యాదవ సంఘ మండల సెక్రెటరీ బొట్టు శీను, గొల్ల రాంబాబు, జక్కుల లింబాద్రి, భోగం ప్రశాంత్, కాంట్రాక్టర్ మోతిలాల్, లోకని గంగారాం ఉన్నారు.

## వెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వన మహోత్సవం

**అక్షర విజేత, పరకాల/హన్మకొండ**

శుక్రవారం రోజు మండల పరిధిలోని వెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి రమాదేవి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ విజయ భాస్కర్ మరియు పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు హాజరు అయినారు

ఈ సందర్భంగా పరకాల మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు ,వాటిని సంరక్షించి వాటి ఎదుగుదల కోసం దోహద పడినప్పుడే వనమహోత్సవానికి అర్థమని , మొక్కల వల్ల కాలుష్యాన్ని నివారించడంతోపాటు ,సకాలంలో వర్షాలు వచ్చి దేశం సుభిక్షంగా ఉండడానికి ఉపయోగపడతాయని , అలాగే మనిషి జీవితంలో ప్రతి సందర్భంలో మొక్కల ద్వారా ఎన్నో అవసరాలు తీరుస్తాయని కావున ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అంగన్వాడీ సిబ్బందికి గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఒకప్పుడు అడవులు బాగా ఉండటం వల్ల కోతులు వాటి స్థావరంలో ఉండేవని , కానీ ప్రస్తుతం మన స్వార్థం కోసం వాటిని నరికి వేయడం వలన అవి మన ఇళ్లల్లో చొరబడి ఇబ్బందులు కలిగిస్తున్నాయని తిరిగి అవి అడవుల్లో చేరాలంటే మొక్కలు నాటి పెంచి పోషించినప్పుడే సాధ్యమవుతుందని తెలిపారు అలాగే మండల విద్యా శాఖాధికారి రమాదేవి మాట్లాడుతూ మొక్కలే మనిషికి జీవనాధారం అని



మొక్కలను పెంచి కాలుష్యాన్ని తగ్గించే బాధ్యతను మా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తీసుకుంటారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం నవీన్ ,ఎస్ బాబు ,అజ్మీరా రాజారాం , జయ,అనిత, అల్లం అనూష ,తోట శ్యాంప్రసాద్ , అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ సింగ్ ,రవి ,రానా గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,సిబ్బంది ,అంగన్వాడి టీచర్లు బొట్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత



**నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట కేంద్రంలో శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ లోని మహిళా సమైక్య వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను పేదలకు అమలు చేయడం జరుగుతుందన్నారు. తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్ల రూపాయల డబ్బులను రైతుల ఖాతాలలో ఎకరాకు 6000 చొప్పున వేయడం జరిగిందని అలాగే రెండు లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయిని మధుసూదన్. నాయకులు నారా గౌడ్, ఆర్ ఎన్ సంతోష్ కుమార్ . దాచ సంగమేశ్వర్. సుభాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారికి బోనం ఒడిబియ్యం సమర్పించిన అడిషనల్ కలెక్టర్ నగేష్ దంపతులు





**అక్షరవిజేత,పాపన్నపేట**

పవిత్ర ఆషాఢమాసం పురస్కరించుకుని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ దంపతులు- కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ నగేష్ దంపతులకు ఆలయ అర్చకులు, వేదమంత్రాలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో వనదుర్గాభవానీ మాత అమ్మవారికి అడిషనల్ కలెక్టర్ నగేష్ దంపతులు బోనం-ఒడిబియ్యం సమర్పించి, కుంకుమార్చన వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని,తీర్థప్రసాదాలను అందజేశారు.అలయమర్యాదలతో అడిషనల్ కలెక్టర్ నగేష్ దంపతులకు ఆలయ ఈఓ చంద్రశేఖర్ శాలువాలతో,

పూలమాలలతో ఘనంగా సత్కరించగా, అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గుంతల మయంగా మారిన రోడ్డుపై వరి నాట్లు వేసిన బిజెపి నాయకులు

**ఎమ్మెల్యె దిష్టి బొమ్మ దహనం చేసి వినూతన నిరసన.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో గత 5 సంవత్సరాల నుండి గ్రామ ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో ఈ ప్రధాన సమస్యను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి గత నెల క్రితం ఈ సమస్య పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తను కూడా సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజులలో ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రెండు మూడు రోజులు గడిచి నెల రోజులు పూర్తి కావస్తున్న ఈ సమస్యపై ఇప్పటివరకు పరిష్కరించలేదు. కాబట్టి శుక్రవారం భాజపా నాయకులు గ్రామస్తులతో కలిసి ప్రధాన సమస్య గా మారిన గుంతలలో వరి నాటు వేసి ఎమ్మెల్య దిష్టి బొమ్మ దహనం చేసి వినూతన నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని రాయపోల్ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణ జి, రావుల మల్లేష్, నరసింహ, సత్యనారాయణ, ప్రవీణ్, కార్తీక్, శివ, శ్రీను, చంటి, విజయ్, నవీన్, భాస్కర్, నరేష్, శంకర్ పలువురు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ పాఠశాలలో వైభవంగా బోనాల పండుగ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

చందూర్ మండలం కెంద్రంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బోనాల పండుగ డప్పు మేళ వాయిద్యదాలమధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బోనాల పండుగ సందర్భంగా పాఠశాలలలో విద్యార్థులతో కలిసి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ ప్రియాంక, స్వప్న బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో అకాడమీక్ డైరెక్టర్ ప్రెమ్ కుమార్ ఉపాధ్యాయులు ఉదయశ్రీ, నిశిత, హరిక, సులోక్షన, సంధ్య, లలిత జయ శ్రీ విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్షా, 9 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

మద్యం తాగి వాహనాలు నడిపిన 11 మందికి ట్రాఫిక్ ఏసీపీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ఎదుట హాజరుపరచగా 9 మందికి 14,500 జరిమానా విధించగా, ఓ వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష, మంద భూమయ్య అనే మరో వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎసిపి తెలిపారు.

## దుండిగల్ తండా టూలో మురుగునీటి సమస్య స్థానికులు తీవ్ర అసౌకర్యం



**అక్షర విజేత, దుండిగల్ :**

దుండిగల్ మున్సిపాలిటీ లోని దుండిగల్ తండా టూ లో మురుగునీటి పొంగిపొర్లుతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వీధిలో మురుగు లైన్లు ఓవర్ఫ్లో కావడంతో డ్రైనేజ్ నీరు రోడ్డుపైకి చేరింది. దీంతో రోడ్లు నీటితో నిండిపోగా పాదచారులకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయి.చలికాలంలో ఈ మురుగునీటి నిలువలతో దోమల ఉత్పత్తి పెరిగే అవకాశముండడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. స్థానికులు పలుమార్లు సంబంధిత మున్సిపల్ అధికా రులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాక రం. స్థానికులు సంబందించిన అధికారులు వెంటనే డ్రైనేజ్ సమస్యను పరిష్కరించలని మున్సి పల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తిని చేస్తున్నారు.

## గోదాం నిర్మాణాలకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**



వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంలో నూతన వ్యవసాయ గోదాంల నిర్మాణానికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థల పరిశీలన చేశారు. పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ గోదాంలా నిర్మాణం తో ఏదుల , గోపాల్ పేట్, రేవల్లి, మండలంలోని రైతులలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన భూ సేకరణను త్వరిత గతినపూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలి

## ఎంఎల్ఏ రేవూరి..!



**అక్షర విజేత/ హన్మకొండ**

బీసీలు నాది పెద్ద కులం నీది చిన్న కులం అని కులాల వారీగా విడిపోకుండా ఒక తాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వన్నాల శ్రీరాములు అన్నారు.మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రజా ఆరోగ్య మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి,ప్రముఖ న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్ష సదస్సును ఈ నెల 20న హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాల్ లో ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ సౌజన్యంతో జన అధికార సమితి ఏర్పాటు చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు,ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారి సమ్మారావు,వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకట రమణ,జన అధికార సమితి రాజకీయ విశ్లేషకులు తిరునగరి శేషు,బీసీ ఇంటిలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ లు శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి ఓబీసీలకు రిజర్వేషన్ల ప్రక్రియలో జరుగుతున్న అన్యాయాలను, హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాల పనితీరును ఎండగడుతూ సర్వీస్లో ఉన్న ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రచించిన ఓబీసీల పోరుబాట పుస్తకంలోని అంశాలను ప్రతి బీసీ వంటపట్టించుకోవాలని సూచించారు.వెనుకబడిన తరగతులకు చెందిన జాతులు కులాలుగా విడిపోవడం మూలంగా మైనారిటీలుగా అగ్ర కులాలు రాజ్యాధికారం చెలాయిస్తున్నారని వన్నాల ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కులాలను ప్రక్కన పెట్టి బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి పోరుబాట పట్టాలని,తద్వారా ఓసీలు ప్రక్కకు నెట్టివేయబడతారని వన్నాల వివరించారు.ఎవరిపై యుద్ధం చేయాల్సిన అవసరం లేదని,కేవలం మన ఓట్లు మనం వేసుకుని సత్తా చాటాలని వన్నాల పిలుపు నిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని,తద్వారా 60 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరని అన్యాయం చేస్తున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు ఆరోపించారు.మనమెంతో మనకంతా రిజర్వేషన్లు సాధించుకోవడానికి బీసీలు పోరుబాట పట్టాలని సాంబారి సమ్మారావు పిలుపు నిచ్చారు.గత 77 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధి,సామాజిక,రాజకీయ రంగాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదని సాంబారి ఆవేదన వ్యక్తం చేశారు.5 శాతం ఉన్న అగ్ర కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించుకొని లబ్ధి పొందుతున్నారని, ఎస్సీ ఎస్టీ లకు రాజ్యాంగ బద్ధంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించారని,కేవలం బీసీలకు మాత్రమే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించబడలేదని సాంబారి సమ్మారావు విస్మయం వ్యక్తం చేశారు.భావితరాలను దృష్టిలో పెట్టుకొని బీసీ జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో రిజర్వేషన్లు సాధించడానికి ఉద్యమాలు చేపట్టాలని సాంబారి సమ్మారావు కోరారు.తమకు జరుగుతున్న అన్యాయాలపై బీసీలను మేల్కొల్పడానికి ఐఎఎస్ అధికారి రచించిన ఓబీసీల పోరుబాట ఒక దిక్సూచిగా నిలువనుందని సాంబారి సమ్మారావు అభిప్రాయపడ్డారు.మధ్యప్రదేశ్ రాష్ట్ర క్యాడర్ కు చెందిన ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి బీసీ హక్కుల పరిరక్షణ పడుతున్న తాపత్రయం సామాన్య మైనది కాదని సామాజిక రాజకీయ విశ్లేషకులు తిరునగరి శేషు కొనియాడారు.ఈ నెల 20 న తలపెట్టిన ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్ష సదస్సు బీసీ మేధావుల,ఉద్యోగులు,

డాక్టర్లు,లాయర్లు,విద్యార్థులు పాల్గొనాలని వ్యాక్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకట రమణ కోరారు.

వెనకబడిన జాతులను ఏకం చేయడానికి అనేక వేదికలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయని,బీసీలు అందరూ ఆయా వేదికలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని బీసీ ఇంటిలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నుండి బీసీ నినాదానికి శ్రీకారం చుట్టాలని,రాజ్యాధికారం మన చేతిలో ఉంటే మన జాతులకు కోల్పోయిన హక్కులు పరిరక్షించబడతాయని కూరపాటి అభిప్రాయపడ్డారు.బీసీ కులాలు ఓటు అనే వజ్రాయుధం ద్వారా ఐక్యతను చాటాలని కూరపాటి పిలుపు నిచ్చారు.బీసీలలో అంతర్గతంగా మసలుతున్న బీసీ వాదానికి పదును పెట్టడానికే బీసీల పోరుబాట పుస్తక సమీక్ష సదస్సు ఏర్పాటు చేశామని,

విద్యార్థి మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కూరపాటి కోరారు.ఈ పాత్రికేయుల సమావేశానికి ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగవెళ్ళి సురేష్ కుమార్,జన అధికార సమితి ప్రతినిధి సంపత్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలి ఎంఎల్ఏ రేవూరి..!



**అక్షర్ విజేత, గీసుగోండ/ హనుమకొండ**

శుక్రవారం గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక యందు వన మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... .పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**అక్షర విజేత, గీసుగొండ/ హన్మకొండ**

గీసుగొండ మండలం విశ్వనాధపురం గ్రామపంచాయతీ పరిధి లోని నర్సంపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంగడి వరకు 52 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.గ్రామాలలోని ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతోపాటు, గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం, అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురద మయమైన గ్రామాలు నేడు సి సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కార్మికుడి మృతి

**నూతన భవన నిర్మాణంలో విషాదం**
**నగరంలోని మార్వాడి గల్లీ లో ఘటన**
**గుట్టు చప్పుడుగాకుండా మృత దేహాన్ని మార్చురికి తరలింపు**
**కాంట్రాక్టర్ దే బాధ్యత అంటున్న ఇంటి యజమాని**
**మృతుని కుటుంబానికి న్యాయం జరిగేనా ..?**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ నగరంలోని మార్వాడి గల్లీ లో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. భవనంలో టైల్స్ పాలిష్ చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. అయితే ఈ విషయాన్ని బయటకు రాకుండా స్థానికంగా ఉండే ఓ ప్రజా ప్రతినిధి పోలీసులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. సదరు ప్రజాప్రతినిధి ఒత్తిడితో హడావిడిగా కార్మికుడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. అయితే కార్మికుడు చనిపోయిన వెంటనే భవన యజమాని, కాంట్రాక్టర్ కార్మిక సంఘంతో మాట్లాడి మృతుని కుటుంబానికి ఎంతో కొంత ముట్ట చెప్పేందుకు బేరం కుదుర్చుకున్నట్లు సమాచారం. దీనిపై వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని ఆటోనగర్ కు చెందిన ఉమర్( 32) అనే కార్మికుడు మార్వాడి గల్లీ లో నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ లో పనిచేసేందుకు వచ్చాడు. టైల్స్ పాలిష్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని భవన యజమాని వెంటనే స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధికి తెలియజేశాడు. సదరు ప్రతినిధి వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరికి తరలించారు. ఇదిలా ఉండగా కరెంట్ షాక్ తో మృతి చెందిన ఉమర్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. అతని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా గోప్యంగా ఉంచడం పట్ల పోలీసుల తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. భవన యజమానికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## శివమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు.!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని చంది గ్రామంలో బంగారు గని శివమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయమును స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానికుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎల్లం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ యాదవ్, వెంకట్ రెడ్డి, శంకరయ్య సురేష్, మరియు పబ్బమహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 450 గ్రాముల ఎండుగంజాయి స్వాధీనం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

అసిస్టెంట్ కమిషన్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ నగరంలోని ద్వారకనగర్ లోని ఖాజాబి ఆలియాస్ అహ్మద్ బేగం ఇంట్లో సోదాలు నిర్వహించి 450 గ్రాముల ఎండు గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఇంచార్జి అసిస్టెంట్ ప్రోహబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్వప్న తెలిపారు. ఖాజాబిపై గతంలో పలు ఎన్ డీపీసీ యాక్టు కేసులు చేసినట్లు వివరిస్తు గత కొన్ని సంవత్సరాల నుండి ఇమె రహస్యంగా ఎండు గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై నర్సింహా చారి, రాంకుమార్, హెడ్ కానిస్టేబుళ్ళు భోజన్న, షమీర్, శివ, గంగారాం, శ్యాంసుందర్, సాయికుమార్, సుకన్య, మంజుల పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం-మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**అక్షర విజేత, ఉప్పల్:**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని వారికి సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలుక శైలజ ?60 వేలు,శివరాత్రి నరేష్ ?47 వేలు

పూజల ప్రతాప్ ?60 వేలు
ముదిగొండ సుభద్ర ?60 వేలు
కే వెంకటేష్ ?55 వేలు
ఎం వి ముత్తు ?60 వేలు
పింకీ దేవి ?39 వేలు
తిరుపతి రాధిక ?36 వేలు
కే అప్పారావు ?60 వేలు

చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారంలక్ష్మణ్ ,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు జివిజయకుమార్ ,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, లూకాస్, గరిక సుధాకర్, అశోక్,భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మహేష్ యాదవ్,లింగం, రాజన్న,బోడిగా మల్లేష్, ప్రశాంత్, మోహన్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు




అక్షర విజేత గరిడేపల్లి

శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయ్ సింహ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆనాడు మలిదశ ఉద్యమం నుండి కేసీఆర్ వెంట రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారిలో జగదీష్ రెడ్డి ఒకరని తెలియజేశారు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని అభివృద్ధిని ప్రగతి పదంలో నడిపిన నాయకుడు జగదీశ్వర్ రెడ్డి అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గూగులోతు కృష్ణా నాయక్, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, ఎంపీటీసీలు కడియం నలిని వెంకటరెడ్డి, మేకల స్రవంతి శోభన్ బాబు, కడియం స్వప్న, ములకలపల్లి విజయ రవికుమార్, కడప ఇసాక్, సర్పంచులు బొలిశెట్టి సుధీర్, కర్నాటి నాగిరెడ్డి, పేరబోయిన మల్లీశ్వరి వెంకన్న, మండల సోషల్ మీడియా నాయకులు తెలబాటి నరేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధానిసైదులు, పిల్లి అంజయ్య, దొంతగాని రాంబాబు, శవ్వ అనిల్, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండెం వీరయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ షేక్ సైదాబీ రాజమల్లు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నగేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెండెం సుందరయ్య గౌడ్, అప్పయ్య, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# రూ. 25 లక్షలు కేటాయించి అసంపూర్తిగా ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పనులు పూర్తి చేయాలి

అక్షరవిజేత,పాపన్నపేట

మండలకేంద్రమైన పాపన్నపేటలో అసంపూర్తిగా ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు రూ. 25 లక్షలు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి విజ్ఞప్తి చేసినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి తెలిపారు. తాను శాసనసభ్యునిగా ఉన్న హయాంలో 2007 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో మంజూరు చేయించి 70 శాతం పనులు పూర్తయ్యాయని, 25 లక్షలు మంజూరు చేసి అసంపూర్తి పనులను పూర్తి చేస్తే గెస్ట్ హౌస్ వినియోగంలోకి వస్తుందని వివరించినట్లు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.


PATLOLLA SHASHIDHAR REDDY
Ex-M.L.A. - MEDAK

To,
The Hon'ble Minister for
Roads & Buildings
Secretariat - Hyd

Respected Sir,
I would like to bring to your notice to sanction 25.00 Lakhs
the completion of incomplete R&B
Guest House at Papannapet
Head Quarters of Medak Dist.
I further bring to your notice
that this R&B Guest House was
sanctioned when the then C.M.
YSR Period (2007)

# ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



అక్షరవిజేత,పాపన్నపేట

శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు, మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకురాలు కరణం పరిణిత సోమశేఖర్ రావు తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు తీర్థప్రసాదాలను,అమ్మవారి అనుగ్రహాన్ని అందజేశారు.ఆలయ మర్యాదలతో ఈఓ చంద్రశేఖర్ బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు,ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.



# ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలి

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల మహా ప్రదర్శన




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్ఈపీ 2020 నీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి మహా ప్రదర్శన బోధన్ పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగులో ఉన్న సుమారు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల చెల్లింపులో కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య పద్ధతులనే, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం బాధాకరమన్నారు. వేల కోట్ల రూపాయల ఫీజులు బకాయిలతో ఇబ్బందులు పడుతున్న యాజమాన్యాలు, విద్యార్థుల వద్ద ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నాయన్నారు. ఫీజులు కట్టలేని విద్యార్థులు, సర్టిఫికెట్లు అందక పైచదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతను తెలియజేస్తున్నాయని ఆరోపించారు. విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోవైపు గురుకులాలు, కేజీబీవీలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు సౌకర్యాలు కల్పించకుండా, ఫీజుల దోపిడికీ పాల్పడుతున్నాయన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల బకాయిలను చెల్లించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పుస్తకాల పంపిణీ ఇంకా పూర్తి కాలేదన్నారు. బెస్ట్ అవైలబుల్ 200 కోట్లు ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. అన్ని గురుకులాలు, కేజీబీవీలకు సొంత భవనాలు, ప్రభుత్వ స్కూళ్లల్లో టాయిలెట్స్, స్వచ్ఛమైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల డిమాండుకు అనుగుణంగా సీట్లను పెంచాలన్నారు. సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఫ్రీ బస్ పాసులు ఇవ్వాలని, అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, ఏఐఎఫ్డిఎస్ జిల్లా కన్వీనర్ మోసిన్, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు నాగరాజు, పిడిఎస్యు జిల్లా నాయకులు నసీర్, సందీప్,సృజన్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, పిడిఎస్యు జిల్లా నాయకులు సాయినాథ్, శ్రీకాంత్, ఏఐఎస్బి జిల్లా నాయకులు శంకర్, రాజన్న, నాగరాజు, విద్యార్థులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ చైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి. కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ “దిశ” సమావేశం.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

దిశ అంటే ఒక మార్గం, అభివృద్ధి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ ఛైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయితీ రాజ్, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, జాతీయ రహదారులు, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి ప్రయోజనాలు, ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామాలు, మండల, పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మష్రూమ్ (పుట్టగొడుగుల) పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, అదే విధంగా గాలివానకు జిల్లాలో ధ్వంసమైన జిల్లాలో పాలీహౌస్ ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులకు తెలిపారు. అంగన్వాడీలు, పాఠశాలలలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గుడ్డుతో పాటు సోయామిల్క్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని చెరువుల్లో ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు వచ్చి సొసైటీలను లీజుకు తీసుకుని చేపలు పట్టడంతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు. జిల్లాలోని మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించి కావాల్సిన వలలను కూడా అందజేయాలని, తద్వారా స్థానిక మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ సంబంధిత శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఇది వరకే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని ఎంపీ బ్యాంకర్లను ఆదేశించారు. ముద్ర, విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివృద్ధికి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదారులను పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. అనంతరం చేవెళ్ల, రాజేంద్రనగర్ ప్రాంత రైతుల కోసం మిల్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని దిశ కమిటీ సభ్యులు ఎంపీకి విన్నవించారు. జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, ఆయన స్పందిస్తూ గోపాలమిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు, సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. దిశ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

అక్షర విజేత వీపనగండ్ల:

కొల్లాపూర్ నియోజక వర్గం జట్టుపోల్ గ్రామంలో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరుగుతున్న సందర్భంగా బహిరంగ సభకు వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య,గ్రామపటి అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, ముదిగొండ గోపి, కావలి మహేష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ రెడ్డి, వివిధ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బస్వరాజు గౌడ్, మందపురం రాజు, వెంకట్ రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి.**
**-వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి**
**-కామేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్**





అక్షర విజేత ఖమ్మం:-

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలు తనిఖీ చేశారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఏం ఏం బాధ్యతలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిట్ లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయక పోవడంతో వెంటనే చేయాలన్నారు. స్టాఫ్ టూర్ ప్రోగ్రామ్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిడపనే టూర్ ప్రోగ్రామ్స్ లో నమోదుచేసి వెళ్లాలని అన్నారు. ఏఎన్సి రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్ లో అప్ డేట్ చేయాలన్నారు.గర్భిణులకు అందించు వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటులో ఉన్నందున సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసులు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశాలు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చేయాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు.శుక్రవారం డ్రై డే ను పాటించాలన్నారు. ఎన్ని ఓపి ఎంత మంది వస్తున్నది, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందుల జాబితా తయారుచేసి, మందులు స్టాక్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి తెలిపి, మందులు సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా వైద్యాధికారిని డా. శిరీష, పశు వైద్య అధికారి డా. జి. నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఎస్సైకి మండల బిఎన్ఆర్ కెఎస్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం..!



అక్షర విజేత గజ్వేల్ :

జగదేవపూర్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై జే,కృష్ణారెడ్డి నీ శుక్రవారం బి ఎన్ ఆర్ కే ఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు నర్ర బిక్షపతి ఆధ్వర్యంలో బిఎన్ఆర్ కె ఎస్ మండల సంఘం అధ్యక్షులు కోట ఆశయ్య సమక్షంలో మండల సంఘం సభ్యులం దరూకలిసి నూతన ఎస్సై జే. కృష్ణారెడ్డి కి స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు బిఎన్ ఆర్ కే ఎస్ సంఘం తరపున అన్ని విధాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు.మండలం లోనీ ప్రతి గ్రామంలో బి.ఎన్.ఆర్.కె.ఎస్ సంఘం ఉందని చెప్పారు.అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ జే, కృష్ణారెడ్డి మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు.మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల బి ఎన్ ఆర్ కే ఎస్ సంఘం నాయకులు పిట్టల ఎల్లేష్, సత్తయ్య, రాగుల రాములు, పబ్బోజు విష్ణు, ఎర్రవల్లి నారాయణరెడ్డి, తోడేటి బాలయ్య, బోయిని కిషోర్, చెక్కల వెంకటేష్, బాల నర్సు, కొత్తం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కస్తూర్బా పాఠశాల హాస్టలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలన మరియు తాటిపెల్లి గ్రామములో గల బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలల హాస్టలను అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్లోని వంటగది,డైనింగ్ హాల్,స్టోర్ రూమ్ డార్ మెట్లను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకుని వారితో కలిసి భోజనం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని వంటగదు లను,డార్మెట్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,వర్షాకాలం సీజన్ కాబట్టి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ వెంట ఎమ్మార్వో వసంత ఆర్ఐ తిరుపతి సంబంధిత అధికారులు ఉన్నారు.



## పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత ,గణపురం:

పదేళ్లు రాష్ట్రాన్ని పాలించినోళ్లు ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేహాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్నబియ్యంకానిఇవ్వలేదన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



## కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటా

-బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు
కేటీఆర్ తో ధీమా వ్యక్తం చేశారు.

అక్షర విజేత ఖమ్మం:



రాబోయే రోజుల్లో వైరా నియోజకవర్గ గడ్డ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాజీ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంతరం కేటీఆర్ తో గిరిబాబు గ మాట్లాడుతూ..

వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ కష్టం వచ్చినా నేనున్నానని కేటీఆర్ గిరిబాబు కి హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తలు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది నాయకులు, కార్యకర్తలు ఇప్పుడే నుంచి కష్టపడి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని గిరిబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, రాబోయే స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి కోరారు, గిరిబాబు నీకు నిన్ను ఉన్నా అంటూ కేటీఆర్ భోరోసా ఇచ్చారు.

## ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

అక్షరవిజేత,పాపన్నపేట

శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు, మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకురాలు కరణం పరిణిత సోమశేఖర్ రావు తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు తీర్థప్రసాదాలను,అమ్మవారి అనుగ్రహాన్ని అందజేశారు.ఆలయ మర్యాదలతో ఈఓ చంద్రశేఖర్ బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు,ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.



## అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన గురుకుల విద్యార్థినిలు

అక్షర విజేత మల్యాల కొండగట్టు

జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మినీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లోమల్యాల మండలం తాటిపెల్లి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎ.హర్షిత మొదటి స్థానం,(లాంగ్ జంప్ అండర్ 14),జి.మేధశ్రీ రెండవ స్థానం,(లాంగ్ జంప్ అండర్ 18),ఫాతిమా మూడో స్థానం(1000 మీటర్స్), ఫాతిమా మొదటి స్థానం, అక్షయ రెండవ స్థానం (షాట్ పుట్ అండర్ 18) గెలుపొందినట్లుగా పిఈటి మధులిక తెలిపారు.



## అక్రమ అరెస్టులతో నాయకులు ఆపలేరు

రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్



అక్షర విజేత వీపనగండ్ల:

కొల్లాపూర్ నియోజక వర్గం జట్టుపోల్ గ్రామంలో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు సభను అడ్డుకునే అవకాశం ఉన్నందున ముందస్తుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు బంధు సమితి సమన్వయ మండల మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన, ప్రశ్నించి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధించడం తద్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ దొడ్డి శేఖర్,శివ,నరేందర్,జుర్రు వీరస్వామి, మండ్ల వీరబాబు,ఎత్తం సురేష్,తోలు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## గుంతతో ప్రమాదకరంగా మారిన కల్వర్టు



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం నుండి తక్కడ్ పల్లి గ్రామానికి వెళ్లే దారిలో గిద్ద చెరువు వద్ద రోడ్డుపై కల్వర్టుకు మధ్యలో భారీ గుంత ఏర్పడింది. ఈ రోడ్డు ద్వారానే వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. గుంత వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు భయాందోళనలకు గురి చెందుతున్నారు. గత కొన్ని నెలలుగా గుంత అలాగే ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి గుంతను పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నేషనల్ టి.బి. ఎలిమినేషన్ ప్రోగ్రాంలోభాగంగా 48వ డివిజన్లో మెగా హెల్త్ క్యాంప్ను



అక్షర విజేత ఖమ్మం:-

స్థానిక 48వ డివిజన్ లోని సమ్మక్క -సారలమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం నేషనల్ ఎలిమినేషన్ టిబి ప్రోగ్రాంలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ పాల్గొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపును ఉద్దేశించి కార్పొరేటర్ గోవిందమ్మ మాట్లాడుతూ టి.బి. వ్యాధి గ్రస్తులకు తమ ప్రాంతానికి వచ్చి తగు మందులను, పోషకాహార సూచనలు చేసే విధంగా హెల్త్ క్యాంపును నిర్వహించడం చాలా ఆనందకరమైన విషయమని. ఏప్రిల్ 1స్ట్ 2018 నుంచి రిజిస్టర్డ్ అయినా ప్రతి టీ.బి.రోగికి వారి చికిత్స కాలం వరకు ఆహార పోషణ నిమిత్తం 1,000 నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమాయతాయని అధికారులు తెలియ జేశారని.కావున అటువంటి రోగులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలియజేశారు.ఈ హెల్త్ క్యాంపులో ప్రముఖ వైద్యులు టీ.బి. రోగులతో పాటు సాధారణ సీజనల్ వ్యాధుల బాధితులకు కూడా పలు రకాల చికిత్సలను అందించి ఉచిత మందులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది.



## 19వ డివిజన్ లో వీధి కుక్కల పట్టివేత




అక్షర విజేత ఖమ్మం టౌన్:-

19వ డివిజన్ ఏకలవ్య నగర్ లో వీధి కుక్కల వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందని తెలుసుకొని అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ , 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి వీధి కుక్కలను పట్టించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, నాగ దుర్గ, శ్యామ్, గణేష్, గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ని నివారించవచ్చు

### క్యాన్సర్ పట్ల అవగాహన చేయడం అభినందనీయం : పోలీస్ కమిషనర్ వెల్లడి







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

క్యాన్సర్ ను ముందుగానే గుర్తిస్తే నివారించడం సాధ్యమవుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందు క్యాన్సర్ హాస్పటల్ ఆవరణంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అమెరికాలో వైద్య విద్య చదువుకున్న 12 మంది విద్యార్థులను అభినందించారు. ఇందుర్ క్యాన్సర్ హాస్పటల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 250 మందికి ఎక్రేస్ ఈసీజీ బ్లడ్ షుగర్ క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ చేయడం అభినందనీయం అన్నారు. ఎవరైనా ముందుగా గుర్తిస్తేనే ఏ వ్యాధినైనా నివారించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ నడవడికను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కాపాడుకునేందుకు వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు. ప్రతి మనిషి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని తెలిపారు. ఆ సహాయంవల్ల ఇతర కుటుంబాలకు ఎంతో ప్రయోజనం పొందుతుందని అన్నారు. అలాగే గ్రేస్ ఫౌండేషన్ ద్వారా పోలీసులందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని తెలపడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారులు శ్రీరామ్ అయ్యర్, జంపన్న వర్మ, శ్రీధర్ శేషాద్రి, రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ చిన్నబాబు, డాక్టర్ ప్రతిమరాజ్, డాక్టర్ జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు అందరికీ అందించాలి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూరంగారెడ్డి జిల్లాలో వడ్డీ లేని రుణాల పేరుతో 16 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మహేశ్వరం మండలాలకు చెరో కోటి రూపాయల వడ్డీ రహిత రుణాలను విడుదల చేసినట్లు చెప్పారు.అట్టి సంఘాలకు రెండు కోట్ల చెక్కులను మహేశ్వరం కందుకూరు సంఘాలకు చెక్కులను అందజేశారు, కానీ గత ఐదేళ్లుగా వడ్డీ వసూలు చేసి, కేవలం రెండు సంవత్సరాల వడ్డీ లేని రుణాలను ప్రజలకు అందించడం భావ్యం కాదని మిగతా మూడు సంవత్సరాల వడ్డీ లేని రుణాలు కూడా తక్షణమే అందించాలని అని డిమాండ్ చేశారు.తదుపరి, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మండిపడ్డ సబితా ,"కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైంది? ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా? అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారు" అంటూ తీవ్రంగా విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీగా పాల్గొన్నారు.

## గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం

ఏదుల- రేవల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి నియోజకవర్గ గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని 25 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రేవల్లి, అనంతపురం, ఏదుల, తీగలపల్లి రోడ్డును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఈ రోడ్డు నిర్మాణంతో నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించే ఈ రహదారి గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో రేవల్లి గోపాల్పేట ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్



అక్షర విజేత, మోర్తాడ్ :

కమ్మర్పల్లి మండలం అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కమ్మర్ పల్లి ఎంపీడీఓ చింత రాజ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండలంలోని నాగపూర్ గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలను ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ఇళ్లలో ఉన్న నిల్వ నీటిని పారబోయించి ఫ్రైడే డ్రైడే పాటించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు అదేవిధంగా గ్రామంలో పారిశుధ్య పనుల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి బ్లీచింగ్ పౌడర్ చల్లడం తదితర కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య ఏఎన్ఎం ఆశ వర్కర్లు అన్ని గ్రామాలలో పంచాయతీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంద ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో మన ఆరోగ్యం మన చేతిలోనే



అక్షర విజేత గరిడేపల్లి

శుక్రవారం గరిడేపల్లి కస్తూర్బాయ్ బాలికల విద్యాలయం నందు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత కాలంలో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు ముఖ్యంగా దోమల ద్వారా డెంగ్యూ,మలేరియా చికెన్ గున్యా మెదడు వాపు వ్యాధులు వస్తాయన్నారు. కావున దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు పగటిపూట దోమలు కుట్టడం వలన డెంగ్యూ జ్వరం వస్తుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు మన ఆరోగ్యం మన చేతలలో ఉంటుందన్నారు .కావున ప్రతి ఒక్కరు చేతుల శుభ్రత పాటించాలన్నారు. ఆహారం తీసుకునే ముందు ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రపరచుకోవాలన్నారు. చేతుల శుభ్రతకు సంబంధించిన ఆరు పద్ధతుల గురించి వారికి అవగాహన కల్పించారు. మరియు హెల్త్ క్యాంప్ కండక్ట్ చేయడం జరిగింది. వంటగదిని కూడా తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఎన్.అంజయ్య గౌడ్ ,వెంకటరమణ, ఎస్ఓ శైలజ , టీచర్స్, ఆశా ఉమా, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు

అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండల కేంద్రంలో ప్రశాంత్ రెడ్డి కనువిప్పు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దాని గురించి ఇప్పటికీ వేముల ప్రశాంత్ రెడ్డి వీడియో విడుదల చేశారని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని బాల్కొండ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడేం గంగా ప్రసాద్, కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి అన్నారు. శుక్రవారం కమ్మర్ పల్లి మండలం కేద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరి సమస్యలను మాట్లాడారు. నిన్న జరిగిన హింసకు కారణం వేముల ప్రశాంత్ రెడ్డి తమ్ముడు అజయ్ రెడ్డి కారణంమని మానాల మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు శాంతియుతంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపే క్రమంలో వారి ఇంట్లో వందలాది కార్యకర్తలు చేరి దాడులకు పాల్పడ్డారని, ప్రశాంత్ రెడ్డి గల్ఫ్ బాధితుల ఎక్స్గ్రేషియా గురించి పచ్చి అబద్దాలు మాట్లాడుతూ ఆయన ప్రభుత్వాన్ని బదనం చేసే క్రమంలో మానల మోహన్ రెడ్డి సవాలు స్వీకరించి వారికి కనువిప్పు కలిగే విధంగా కార్యక్రమం శాంతియుతంగా చేపట్టితే ఇప్పుడేమో మానాల మోహన్ రెడ్డి కడుపు చల్లబడ్డదా అని మాట్లాడుతున్న ప్రశాంత్ రెడ్డి సోయుండి మాట్లాడుతున్నాడా లేదా టిఆర్ఎస్ ప్రభుత్వం మేని ఫెస్టివల్ గల్ఫ్ కార్మికుల కోసం కేరళ తరహా మంత్రిత్వ శాఖను తీసుకొస్తామని చెప్పి గల్ఫ్ కార్మికులను మోసం చేసింది పిడికెడు రేషన్ బియ్యం ఇవ్వడం చేతగాక రేషన్ కార్డులో నుండి వాళ్ళ పేర్లను తొలగించినటువంటి పార్టీ ప్రభుత్వము మీది కాదా? అదేవిధంగా 9 సంవత్సరాల మీ పాలనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏనాడు మీ పాలనకు అడ్డుపడలేదని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపినారు తప్ప ఎక్కడ కూడా మీపై దాడులు చేయలేదని. మీరే మా కార్యకర్తలు మీరు ప్రజలపై కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేసిర్రు, కేసులు పెట్టి మీ ఎలక్షన్ ప్రచారంలో ప్రశ్నించినటువంటి ప్రజలను కట్టెలతో కూడా కొట్టినటువంటి సందర్భాలు ఎన్నో అలాంటి నియంత పాలన చేసింది మీరు కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేసింది మీరు కానీ కాంగ్రెస్ పార్టీ సొంత రాజ్యాంగాన్ని ఎప్పుడు అమలు చేయదు ఒకవేళ అమలు చేస్తే



పరిస్థితులు వేరేలా ఉంటాయని జరిగినటువంటి హింసాత్మకమైన సంఘటనలో కేవలం అజయ్ రెడ్డి ప్రశాంత్ రెడ్డిల అస్తమే ఉందని నంగి దేవేందర్ రెడ్డి గల్ఫ్ కార్మికులకు అండదండలుగా ఉండేటటువంటి వ్యక్తి,నంగి దేవేందర్ రెడ్డిపై వేముల ప్రశాంత్ రెడ్డి తమ్ముడు అజయ్ రెడ్డి కాలితో తన్నడం వల్ల మెట్ల పైనుండి జారుకుంటూ వచ్చి కిందపడ్డాడు తర్వాత టిఆర్ఎస్ గుండాలు ఆయన విపరీతంగా కొడుతూ ఆయన ఈడ్చికు వెళ్లడం అనేది జరిగిందని ఇలాంటి దురహంకార పాలన గత తొమ్మిది సంవత్సరాల నుండి మీరు చేసినారు ఇది తెలంగాణ ప్రజలకు బహిర్గీతమైందని ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి డిసిసి డెలిగేట్ తిప్పిరెడ్డి శ్రీనివాస్ మోర్తాడ్ మండల అధ్యక్షుడు రాములు జిల్లా ఉపాధ్యక్షులు పడిగేలా ప్రవీణ్ టాన్ ప్రసిడెంట్ గణేష్ జిల్లా జనరల్ సెక్రెటరీ రవి జిల్లా సెక్రెటరీ గోపి మాజీఎంపీపీ గుడిసె అంజమ్మ పాషా శ్రీనివాస్ తిరుపతి రెడ్డి మండల తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులపై ఎంఐఎం నేతల దౌర్జన్యం

**అక్రమణలను తొలగిస్తున్న పోలీసుల విధులకు ఆటంకం**
**ఎంఐఎం నాయకులు, ట్రాఫిక్ పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం**



అక్షర విజేత,నిజామాబాద ప్రతినిధి :

ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్న ట్రాఫిక్ పోలసులపై ఎంఐఎం నేతలు దౌర్జన్యానికి దిగారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అహ్మదీబజార్ లో రోడ్డుకు ఇరువైపుల ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరం కావడంతో వాటిని తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఎంఐఎం నేతలు వాగ్వివాదానికి దిగారు. ట్రాఫిక్ సిబ్బంది ఫుట్ పాత్ లపై ఉన్నసామాన్లు,ఫ్లెక్సీలు తొలగించడంతో వారిని అడ్డుకుంటూ వారిపై మూకుమ్మడిగా పోలీసులపై తిరగబడ్డారు. పోలీసు కమిషనర్ సాయిచైతన్యకు వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన ఆదేశాలపై ట్రాఫిక్ ఎసిపి నేతృత్వంలో ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ప్రసాద్ తమ సిబ్బందితో అహ్మదీ బజార్లోని వ్యాపార సముదాయాల సామాగ్రి రోడ్లపై ఉండడంతో వాటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈవిషయం తెలుసుకున్న ఎంఐఎం నేతలు అక్కడికి చేరుకుని సామాన్లు తొలగించరాదని పోలీసు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ట్రాఫిక్ సమస్య గురించి వారికి వివరిస్తున్నా పట్టించుకోకుండా వారిని తీవ్రస్థాయిలో మండిపడడమే గాకుండా రౌడీలా ప్రవర్తించారు. నగరంలో రోడ్లపై ట్రాఫిక్ అడ్డంకులు తొలగిస్తున్న పోలీసు అధికారులపై దౌర్జన్యాలకు దిగడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు, వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతున్న ట్రాఫిక్ పోలీసులపై తిరగబడ్డ నేతల తీరు పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని రద్దీగా ఉన్న ప్రాంతాలైనా ఖలీల్ వాడి, రాష్ట్రపతి రోడ్డు, తిరుమల థియేటర్, పూలాంగ్ చౌరస్తాలలో గత కొంత కాలంగా రోడ్లపై ఉన్న ఫ్లెక్సీలను, బోర్డులను, షెడ్డులను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదు. కానీ హైమదీబజార్ ప్రాంతంలో వ్యాపారసముదాయాలు ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇక్కడ నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ తరుణంలో రోడ్లపై ట్రాఫిక్ సమస్య జఠిలం కావడంతో వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతుండగా ఎంఐఎం నేతలు అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్ళుగా ట్రాఫిక్ ఇబ్బందులు ఉండడంతో తీవ్ర సమస్యగా మారింది. స్థానికుల, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ సమస్య లేకుండా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# మర్కూక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీ





అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీ నిర్వహించి మధ్యాహ్న భోజనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పాఠశాలల్లో కల్పిస్తున్నటువంటి మౌలిక సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం కూరలను నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందినీ ఆదేశించారు.పాఠశాల ప్రాంగణం మొత్తం తిరిగి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఇష్టమైన ఆట పూర్తిగా నేర్చుకోవాలని,ఆట ఒక స్ఫూర్తి మరియు లీడర్షిప్ క్వాలిటీ నేర్పిస్తుందని ఆటల సమయంలో బాగా ఆడాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి ఉపాధ్యాయుల లీవ్ లెటర్లను తనిఖీ చేశారు.ఉపాధ్యాయులు విధుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పదవ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి తెలుగు పాఠ్యపుస్తకంలో ఉన్నటువంటి పోతన పద్యం అడిగి తెలుసుకున్నారు.పద్యం చదవడం కాకుండా భావం కూడా అర్థం చేసుకోవాలని మాతృభాషలో ఎన్నో ధర్మసూక్తులు ఉంటాయని వాటి ద్వారా మన జీవితంలో ఎన్నో నేర్చుకోవచ్చునని అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తెలుగు తప్పనిసరిగా చదవడం రాయడం నేర్చుకోవాలని నిత్య జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలిపారు.మండల కేంద్రంలో మొదలైన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి మండల తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి ఎంపీడీవో అశోక్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.67 ఇండ్లు సాంక్షన్ అయ్యాయని 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ హైమావతికి తెలిపారు.ఉన్నత అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులుగా ఎంపిక అయి ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నవారికి నోటీస్ లు ఇవ్వాలని అనంతరం వేరొక లబ్ధిదారుని ఎంపిక చేయాలని ఎంపీడీవోకి తెలిపారు.మోడుసు రాజిరెడ్డి,లక్కరాజు బాలమణి ములుగు లత లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఎంత వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంటు లలో నిధులను విడుదల చేస్తుందని తెలిపారు.అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల ప్రక్రియ గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూభారతి అప్లికేషన్ లో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలని ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు.కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి చేర్చారు ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు.నూతన మండల సమీకృత కార్యాలయాన్ని సందర్శించి అశుభ్రంగా ఉన్న కార్యాలయాన్ని శుభ్రం చేయించాలని మంత్రుల ఆధ్వర్యంలో ప్రారంభించడానికి సిద్ధం చేయాలని తెలిపారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి ఎంత అని,సాధారణంగా ఎలాంటి కేసులు వస్తున్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధులు వివిధ అంటువ్యాధులకు సంబంధించిన మెడికల్ పరికరాలు అన్ని పీ హెచ్ సి లో తప్పనిసరిగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్,ఎంపీఓ సత్యనారాయణ,మండల విద్యాధికారి వెంకట రాములు,మర్కుక్ గ్రామ కార్యదర్శి శాంతి,ఏఈఈ భానుప్రియ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,గణేష్,కిషోర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా స్వర్ణకార నూతన అధ్యక్షునికి ఘన సన్మానం

అక్షరవిజేత, రాయికల్:

రాయికల్ మండల స్థాయి స్వర్ణకార సంఘం భవనంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మూగల మారుతికి శుక్రవారం రోజు సాయంత్రం రాయికల్ మండల స్వర్ణకారులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

గత ఈనెల 13వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జిల్లా అధ్యక్షుడు ప్రధానకార్యదర్శులను రాయికల్ మండల స్థాయి సంఘము మరియు పట్టణ స్థాయి సంఘము మండల స్వర్ణకారులు కలిసి రాయికల్ మండల స్థాయి స్వర్ణకార సంఘ భవనంలో జిల్లా స్వర్ణకార నూతన అధ్యక్షుడు మూగల మారుతి మరియు జిల్లా సెక్రెటరీ శ్రీపాద సంతోష్ లను సన్మానించారు. ఈ సందర్భంగా స్వర్ణకార జిల్లా అధ్యక్షుడు మూగల మారుతి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ప్రతి స్వర్ణకారుడికి ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతానని జిల్లా



సంఘ అభివృద్ధికి పాటుపడుతూ మరియు గ్రామస్థాయిలలో ఉన్న స్వర్ణకార కులసంఘాలకు చేయూతను అందిస్తానని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుండి ప్రవేశపెడుతున్న వృత్తిరీత్యా అభివృద్ధి పథకాలలో స్వర్ణకారులకు నేరుగా వచ్చేటట్టు నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం స్వర్ణకారులు నూతనంగా ఎన్నికైన జిల్లా స్వర్ణకార సెక్రెటరీ శ్రీపాద సంతోష్ కుమార్ సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార అధికార ప్రతినిధిగా కనపర్తి సత్యనారాయణ ను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘ అధ్యక్షులు మూగల సంజీవ చారి బులియన్ రాయికల్ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు మండల సెక్రెటరీ తొగిటి గోపి, చొప్పదండి నర్సయ్య, లక్ష్మీనారాయణ వట్టిమల శ్రీనివాస్, సింహచారి సత్యం, విక్రమ్ మురళి శ్రీనివాస్లు సుధాకర్ తిరుపతి, రవీందర్, గన్నవరం గంగాధర్, స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

అక్షర విజేత
తెలుగు జాతీయ దినపత్రిక
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# 110 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది
## మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**అక్షర విజేత, రాయికల్ :**

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో 110 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 % బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు.

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులురమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,షాకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,రాజీవ్, అశోక్,రాంకీ,రాజారెడ్డి,మసుద్, కట్ల నర్సయ్య, వాసం దిలీప్, మచ్చ శేఖర్, సంతోష్ , జనార్ధన్, సందేలరాజేష్, గణేష్, సాయి,శివ,రాజేష్,రాజారెడ్డి,నవీన్,షాబీర్,వ రాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత

...అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. జులై 18 జులై నుండి 24 వరకు భూమారెడ్డి కన్వెన్షన్లో ప్రముఖ ధార్మిక గురువు, ఆచార్య మహామండలేశ్వర శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ చే బోధించబడుతున్న శ్రీమద్ భగవత్ కథ కార్యక్రమానికి శుక్రవారం నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ప్రముఖ ధార్మిక గురువు, ఆచార్య మహామండలేశ్వర శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ వారి ఆధ్వర్యంలో భక్తిమయంగా శ్రీమద్ భగవద్గీత ప్రవచనం జరిగిందన్నారు.సమస్త మానవాళికి ఆధారం అయినా భగవద్గీత శ్లోకాల సారాన్ని,గీతా బోధనల ప్రాముఖ్యతను, ఆధ్యాత్మిక జీవన విధానాన్ని, ధర్మాన్ని అర్థమయ్యే విధంగా స్వామీజీ స్పష్టంగా వివరిస్తూ భక్తులను మంత్రముగ్ధులను చేశారన్నారు.గీత యొక్క ప్రాముఖ్యతను భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పవన్ కుమార్, సుశీల్ కుమార్ కేడియాలను ఎమ్మెల్యే అభినందించారు.

# ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన

**ముఖ్యమంత్రి పర్యటనలో జర్నలిస్టులను ముందస్తు అరెస్ట్ విడ్డూరం..**
**కొల్లాపూర్ లో జర్నలిస్టుల అరెస్టు అక్రమం.?**
**కాంగ్రెస్ కు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తగిన బుద్ధి చెప్తాం.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలో గత కొన్ని రోజుల నుంచి జర్నలిస్టుల సమస్యల పైన హక్కుల పైన దీక్షలు చేస్తున్నప్పటికీ సంబంధించిన మంత్రి పట్టించుకోకపోవడం పట్ల జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ పర్యటన సందర్భంగా మా డిమాండ్లను బాధలను చెప్పుకుంటామని ప్రకటించిన నేపథ్యంలో ముందస్తుగా జర్నలిస్టులను పోలీసులు శుక్రవారం రోజు తెల్ల వారం జాము నుండి అదుపులోకి తీసుకొని కొల్లాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించి కొల్లాపూర్ పోలీస్స్టేషన్లో నిర్బంధించారు. జర్నలిస్టు మిత్రులను నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమైన అని కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్తామని మండిపడ్డారు జర్నలిస్టులు సానుకూలంగా దీక్షలు చేస్తుంటే. కాంగ్రెస్ పాలకులు మాత్రం రాజ్యాంగ విరుద్ధంగా అధికారం చేతిలో ఉందని జర్నలిస్టులను అదుపులోకి తీసుకోవడం కాంగ్రెస్ పాలన కు అద్దం పడుతుందని జర్నలిస్టులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జర్నలిస్టుల ముందస్తు అరెస్టు వెనక వెనుక ఎవరి "హస్తం" ఉందో జర్నలిస్టులకు ప్రజాప్రతినిధులకు సామాజిక ఉద్యమ నేతలతో పాటు మేధావులకు, కొల్లాపూర్ రాజకీయ నేతల భవిష్యత్తును నిర్ణయించే ప్రజలందరికీ తెలుసని మండిపడ్డారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులను కారని అన్న కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఇప్పటికైనా జర్నలిస్టులు ఎవరో గుర్తుకొస్తుందా..? అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకొని కొల్లాపూర్ పోలీస్స్టేషన్లో నిర్బంధించిన జర్నలిస్టులు అసలైన జర్నలిస్టులా..? లేక పోలీసులు అదుపులోకి తీసుకోకుండా బయట స్వేచ్ఛగా తిరుగుతున్న వారు జర్నలిస్టులా..? ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తుకు వచ్చి ఉంటుంది అని మేము అనుకుంటున్నాం. దీక్షలు చేస్తున్నవారు జర్నలిస్టులు కాదని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించినప్పుడు మరి పోలీసులు దీక్షలు చేస్తున్న జర్నలిస్టులను మాత్రమే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం, దీక్షలు చేయని వారిని స్వేచ్ఛగా వదిలివేయడం వలన ఎవరు నిజమైన జర్నలిస్టులు..? అనేది మంత్రి జూపల్లి కృష్ణారావు కు అర్థం కాకున్నా, రాజకీయ నేతల భవిష్యత్తును నిర్ణయించే ఓటర్లకు ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు మేధావులకు అర్థమవు తున్నది అనే విషయాలను కొల్లాపూర్ కు ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మూడు పర్యాయాలు మంత్రిగా పనిచేసి నేటికి మంత్రిగా కొనసాగుతున్న అపార అనుభవమున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తెలుసుకొని ఇప్పటికైనా జర్నలిస్టుల పట్ల అమానుషము గా ప్రవర్తిస్తూ చులకన గా మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తన నిరంకుశ ధోరణిని జర్నలిస్టుల పట్ల చూస్తున్న నిర్లక్ష్య భావాలను విడనాడి జర్నలిస్టులకు స్నేహ హస్తం అందిస్తే అది మంత్రి జూపల్లి కృష్ణారావుకు జర్నలిస్టులకు మంచిగా ఉంటుందని జూపల్లి కృష్ణారావు శ్రేయస్సు కోరుకునే మిత్రులుగా కొల్లాపూర్ జర్నలిస్టులుగా మంత్రి జూపల్లి కృష్ణారావుకు గుర్తు చేస్తున్నాం. అధికారంలో ఉంటే ఒక మాట అధికారంలో లేకపోతే మరొక మాట ఇది మంత్రి జూపల్లి కృష్ణారావు తగునా అంటూజర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కారించలేని మంత్రి వివిధ రాజకీయ పార్టీలను మార్చుకుంటూ కండువా కప్పుకుంటూ కాలం గడుపుకుంటున్నాడని ఆరోపించారు. ఈ అక్రమ అరెస్టులను అక్రమ కేసులను జర్నలిస్టులు ఎప్పటికి కూడా భయపడరు సంగతి జూపల్లి కృష్ణారావు గుర్తు పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలిగి తీసి నిలదీస్తే జర్నలిస్టులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని పలువు జర్నలిస్టు పరిశీలించారు.

# భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్వర్ణకార నూతన అధ్యక్షునికి సన్మానం



**అక్షరవిజేత, రాయికల్ :**

మండల కేంద్రంలో ఇటీవల జరిగిన జగిత్యాల జిల్లా స్వర్ణకార అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన మూగల మారుతి ని రాయికల్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆకుల మహేష్ ఉపాధ్యక్షులు వట్టిమల శ్రీనివాస్, సంకోజి మహేష్, ముదుత రవీందర్ జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి జిల్లా స్వర్ణకార అధికార ప్రతినిధి కనపర్తి సత్యనారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ భూమేష్, తిరుపతి నాయక్ మండల స్వర్ణకార అధ్యక్షులు సంజీవచారి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావుని స్వాగతం పలికిన దుండిగల్ బీజేపీ నాయకులు

**అక్షర విజేత, దుండిగల్**



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు వివిధ సమస్యలు కార్యక్రమాలపై నర్సాపూర్ మీదుగా మెదక్ పర్యటన వెళుతున్న సందర్భంగా బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి మరియు దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో దుండిగల్ చౌరస్తాలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో మెదక్ నుండి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అంజిరెడ్డి మున్సిపల్ బీజేపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారి స్టేట్ ఎస్టీమోర్చా ఉపాధ్యక్షులు మోర్చా డి శ్యామ్ రావు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి బౌరంపేట్ మాజీ సర్పంచ్ మంగమ్మ.మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు కాశి, అశోక్ నాయక్, తదితరులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మనుల వృత్తిని దెబ్బతీసే ఆర్టికల్19 ఏత్తి వేయాలి

**అక్షర విజేత మహేశ్వరం**

మనవడు పుట్టినపాటి నుండి చనిపోయే వరకు నాయి బ్రహ్మనులది కీలక పాత్ర పోషిస్తరూ.నాయి బ్రాహ్మణుల వృత్తినిదెబ్బతీసే ఆర్టికల్ 19ఎత్తివేయాలితెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జేఏసీ రాష్ట్ర కమిటీ

**స్వచ్ఛ మహేశ్వరం:**

కోర్టు తీర్పుకు శిరోదాయకం!కానీ చేతి వృత్తిపై సరే హైకోర్టు తీర్పుని నాయి బ్రాహ్మణులమైన మేము గౌరవిస్తాము

ఏ కులవృత్తి ఎవరైనా చేసుకోవచ్చు సరే

17 జూలై 2025 నుండి 1) వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులమైన మేము చేయు పనులను నిలిపి వేస్తున్నాము......

1) ఎవరి ఇంటికి వెళ్లి మేము పురుడు చేయము 2) ఎవరి ఇంటికి వెళ్లి పుట్టు వెంట్రుకలు తీయ్యము 3) జిల్లాలో ఏ స్మశాన వాటికకు వెళ్లి గుండు

చేయముజి

4) మైల ప్రోలు వ్రాయము

నిలిపివేయబడుతున్నాయి. వారం లోపు మాకు సరి అయిన న్యాయం జరగకపోతే వచ్చే వారం నుండి మిగతా జిల్లాలలో కూడా నిలిపివేయబడతాయి. ఎండోమెంట్ అయిన దేవాలయాలలో తలనీలాలు తీసే కళ్యాణ కట్ట లో పనిచేసే మా నాయి

5) జిల్లాలో ఎవరి ఇంట్ల పుష్పవతి అయినను గోర్లు బ్రాహ్మణులను పర్మినెంట్ చేస్తారని ఎన్నో

గీకము పురుడు చెయ్యము

6) సన్నాయి నాదస్వరము వాయించము ముందుగా ఈ వారం అంటే 17/07/2025 రేపటినుండి వచ్చే గురువారం వరకు వికారాబాద్ జిల్లాలో పైన పేర్కొన్న ఈ కార్య కమలకు మేము రాము. వారంలోగా జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు కావచ్చు ప్రజా పాలకులు కావచ్చు. న్యాయ చట్టవ్యవస్థ కావచ్చు వారం రోజులలో మాకు న్యాయం కావాలి లేదంటే. ఇది ఇలాగే కొనసాగిస్తూ వచ్చే వారం నుండి మరో జిల్లాలో కూడా ఇలాంటి కార్యక్రమాలు అన్ని కూడా నిలిపివేయబడతాయి. ఏ పని అయినా ఎవరైనా చేయవచ్చు కదా ఈ పనులు కూడా వేరే మతం వారితో చేయించండి.. లేదు మీరే చేయాలి అంటూ మాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయొద్దు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ మొదటి వారం రోజులపాటు ఈ కార్యక్రమాలన్నీ

ప్రభుత్వాలు చెప్పి మోసం చేస్తూనే ఉన్నాయి. ఇప్పటివరకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. ఈ వారం లోపు మాకు న్యాయం జరగకపోతే వచ్చే వారం నుండి కల్యాణ కట్టలో తలా నీలాలు తీసే కార్యక్రమాన్ని కూడా మేము మీకు వేయదలుచుకున్నాము. ఏ పని ఎవరైనా చేయవచ్చు కదా తలనీలాలను కూడా హిందూ దేవాలయాలలో అన్య మతస్థులను ఏర్పాటు చేసి తలనీలలూ తీయడానికి ఏర్పాటు చేస్తారా వేరే మతం వాళ్లు మాలగా నుదుటిపై బొట్టు పెట్టుకుని తలనీలాలు సమర్పించే వారికి బొట్టు పెట్టి తలనీలలో తీస్తారా ఇదంతా ప్రభుత్వం సమాలోచన చేయాలి చట్టాలను సవరించాలి. నాయి బ్రాహ్మణ వృత్తిపై పేటెంట్ కల్పించాలి. జై నాయి బ్రాహ్మణ జై జై నాయి బ్రాహ్మణ



# తమ వంతు సహాయం చేయండి

## గుండె సంబంధిత వ్యాధితో బాధిత కుటుంబం

**అక్షరవిజేత, రాయికల్:**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గత కొన్ని రోజులుగా గుండేసంబంధితవ్యాధి సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు తక్షణ చికిత్స అవసరమని వైద్యులు సూచించారు. అయితే లక్ష్మీనారాయణ కుటుంబ పరిస్థితి కడు పేదరికంతో ఉండటం అవసరమైన మందులు కొనడం, చికిత్స చేయించుకోవడం సాధ్యపడడం లేదు. మానవత దృక్పథంతో మానవసేవే మాధవ సేవ భావించి ఆ కుటుంబానికి తోచినంత ఆర్థికంగా తోడ్పడాలని మనసున్న ప్రతి ఒక్కరిని కోరుతున్నారు. మీరు చూపించే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి పెద్ద ఆధారంగా నిలుస్తుంది. మానవతా దృష్టితో ముందుకొచ్చి బాధితుడికి మన వంతు సహాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆశిస్తున్నారు. సహాయం చేయడానికి బ్యాంకు ద్వారా

A/c No.284710100072837

Phone Pay& Google Pay:9177289967 కొక్కుల విగ్నేష్.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com